# కొడంగల్‌లో రమాబాయి కి నేతల ఘననివాళులు



**కొడంగల్ రూరల్, మే 27 (ప్రభాతవార్త):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి వర్ధంతిని మంగళవారం కొడంగల్‌లో రమాబాయి కమిటీ అధ్యక్షురాలు మల్లమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘాల తాలూకా అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటంలో భర్త వెన్నంటే ఉన్నారని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, సరస్వతి, పద్మమ్మ, రాములమ్మ, అంజమ్మ, కృష్ణవేణి, భారతి, శిరీష, సావిత్ర, మణెమ్మ, అంజమ్మ లు పాల్గొన్నారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి

## నివాళులర్పించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే27 :**

స్వాతంత్ర్య సమరయోధుడు, నవ భారతావనికి పునాదులు వేసిన మొట్టమొదటి ప్రధాని, భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, తదితరులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు చెంది మహేందరన రెడ్డి, అగ్గనూరు బస్వం, సర్వర్ పాష, అన్వర్, దేవేందర్, రాయికల్ శ్రీనివాస్, శ్రీను నాయక్, తుపాకుల శేఖరన, మంకల శ్రీశైలం, వాసు, గంగమోని సత్తయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ ,కలెకర్ రాహుల్‌రాజ్



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్,మేడ్చల్ అదనపు కలెక్టర్లు,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే27, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం నగరం నుంచి ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, రుతుపవనాలు,వానాకాలంపంటల సాగుపలు అంశాలపై సిఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీసిఎం,పలువురు మంత్రులు, సిఎస్, ఉన్నతాధికారులతో కలిసి సిఎంజిల్లాలకలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రుతుపవనాలు ముందుగానే రావటం వల్ల మిగతా ధాన్యం సేకరణలో ఇబ్బందిగా మారిందని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, మందులు పంపిణీకి సిద్దంగా ఉంచాలని, పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండ చూడాలని, నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేయాలని, నకిలీ విత్తనాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, జిల్లాల వారీగ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని అన్నారు. జూన్ 3నుంచి 20వతేదీవరకుమూడోదశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకమని, క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే కలెక్టర్ల చేతిలో ఉందని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలన్నారు. జూన్ 2న జిల్లాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా నుంచి కలెక్టర్ గౌతమ్, మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణంకు నిధుల మంజూరు కోసం..

### ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం



**శామీర్‌పేట, మే 27, ప్రభాతవార్త :** లాల్‌గడిమలక్‌పేట్‌లో సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు ఇవ్వాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్ కోరారు. ఆయనతో పాటు పలువురు బిజెపి నాయకులు కూడ కలిసి కోరారు. పలు గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టటానికి నిధులు మంజూరు ఇవ్వాలని కోరటం జరిగిందని దీనికి ఎంపి స్పందించారని ఆయన అన్నారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరటం జరిగిందని, దీనికి స్పందించారని కొరివి కృష్ణముదిరాజ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షులు కె.యాదగిరి, మండల బిజెపి నాయకులు, మాజీ సర్పంచు బీర్కూరి వెంకటేశ, మండల పార్టీ నాయకులు ఆర్.శ్రీకాంత్, ఆల రాజిరెడ్డి, పి.కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గతంలో పొన్నాల్ గ్రామాభివృద్ధి కోసం కూడ నిధుల మంజూరుకు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రంను అందజేయటం జరిగిందని కొరివి కృష్ణముదిరాజ్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ స్పందించారని, ఎంపి నియోజకవర్గ నిధుల నుంచి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టటానికి నిధులు మంజూరు చేయనున్నట్లు ఆయన ఆశాభావంను వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

**శంకర్‌పల్లి,మే27, ప్రభాతవార్త:** భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని శంకర్పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా హరితసేన మండల ఇన్చార్జిగా మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామానికి చెందిన గొల్ల మల్లేశంను నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీతో కలిసి మల్లేశం మొక్కలు నాటారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

పరిశుభ్రత పర్యావరణం దెబ్బ తినడంతో వింత వ్యాధులు అంటువ్యాధులు ప్రబలుతాయని వీటిని అరికట్టాలంటే సమిష్టిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతే కాకుండా విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. హరితసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ కు మల్లేశం ధన్యవాదాలు తెలియజేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన మండల ఇన్చార్జిగా నియమించినందుకు కో ఫౌండర్ రాఘవేందర్, సెక్రెటరీ అమృతలాల్, మాజీ ఎంపీపీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, జాంగిర్‌ఖాన్,మహేందర్ రెడ్డి,సంజయ్, ఇంద్రసేనారెడ్డి, వెంకటరామిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యాలను వేగంగా చేరుకోవాలి



కలెక్టరేట్‌లో న్యూఇండియా లిటరసీ ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించి జిల్లా అధికారులు అవగాహన కల్పించిన దృశ్యం

**మేడ్చల్‌జిల్లా,ప్రతినిధి,మే27,ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో సుమారు 47,867మంది చదువు రానివారుఉన్నట్లు, వీరందరిని అక్షరాస్యులుగా మార్చటం అవసరమని ప్రభుత్వాలు నిర్దేశించినట్లు, అక్షరాస్యతా కార్యక్రమాలను వినియోగించుకునేలా ప్రజలను చైతన్యం చేయాలని సదస్సులో పలువురు అధికారులు సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో న్యూఇండియాలిటరసీప్రోగ్రామ్ (ఎన్ఐఎల్‌పి) -యుఎల్ఎల్ఎఎస్ (సమాజంలోని అందరికీ జీవితాంతం నేర్చుకోవటం యొక్క అవగాహన) అండ్ టాస్ (ఓపెన్ స్కూల్)- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఎంఇఓలకు, డిఆర్‌డిఎ, సెర్ప్, ఫీల్డ్ పంక్షనరీస్, (సిసి-విఓఎ)లకు అవగాహన సదస్సును నిర్వహించారు. నూతన విద్యా విదానం అమలులోభాగంగా కేంద్రప్రభుత్వం 2022-27 సంవత్సరాలుగా మొదటిదశలోదేశవ్యాప్తంగా సంవత్సరాని కికోటిమంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చటానికి ఎస్‌సిఇఆర్‌టి ద్వారా, సిఎన్‌సిఎల్ విభాగం ఏర్పాటు చేసి రాష్ట్రాలలో ఎస్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఎల్ ఎస్ఎల్ఎంఎ వయోజన విద్య ద్వారా తెలంగాణ రాష్ట్రంలొ కార్యక్రమం నిర్వాహణకు కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు సమకూర్చటానికి ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు పేర్కొన్నారు. 15నుంచి45సంవత్సరాలలోపు నిరక్షరాస్యులను యుఎల్ఎల్ ఎఎస్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సర్వేద్వారా,అక్కడి పాఠశాల యు-డిఐఎస్ఇ కోడ్ ప్రాతిపదికగా వాలంటీరు, లెర్నర్స్ వివరాలు, గుర్తింపు కార్డు నెం.ద్వారా ఓటరు ఐడి, రేషన్‌కార్డు,ఆధార్,ఇతరనమోదు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కావాలసిన వాచకములు, వాలంటీర్స్,గైడ్స్ బోధనా సామాగ్రి ఉచితంగా సమకూర్చటం జరుగుతుందన్నారు. నిర్ణీత పీరియడ్ 200గంటలు బోధన అనంతరం, ఎన్ఐఒఎస్ ఓపెన్ స్కూల్స్ ద్వారా ఉత్తీర్ణత పరీక్ష నిర్వహించబడి, అర్హత దృవీకరణ పత్రం ఇవ్వబడుతుందన్నారు. తెలంగాణలో 35.95లక్షల నిరక్షరాస్యులు ఉన్నట్లు విడతల వారీగ అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మేడ్చల్ జిల్లాలో 2025-26సంవత్సరంకు 47,867 మంది చదువురానివారు ఉన్నందున అక్షరాస్యులుగా మార్చటానికి ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పూర్తిగ స్వచ్ఛంద వలంటీర్ల ద్వారా (మ్యాచింగ్,లెర్నర్స్ గుర్తించి ఒక్కొక్కరు 10మంది, అంతకు తక్కువ చదువురాని వారికిఅక్షరాస్యతకార్యక్రమం నిర్వహించుతారన్నారు. పూర్తిగా ఉచితంగ బోధన ఉంటుందన్నారు. గ్రామాల్లో సామాజికచైతన్యం కేంద్రంలు, పాఠశాల, గ్రామ పంచాయతీ, ఇతరభవనాలలో కేంద్రాలను ఏర్పాటు చేసి అక్షరాస్యతకేంద్రం నిర్వహించ బడుతుంద న్నారు. 14సంవత్స రాలు పైబడి 15ఉన్న వారిని 10వతరగతి ఉత్తీర్ణత పొందని వారిని, (స్కూల్ డ్రాప్ అవుట్స్), ఇంటర్ ఫెయిల్ అయిన వారిని టాస్ (ఓపెన్‌స్కూల్) ద్వారాపరీక్షరాయించటం జరుగు తుందన్నారు. అంగవైకల్యం గల బడిఈడు పిల్లలను భవితకేంద్రాలలో చేర్పించివారికిఆహారంతోపాటుచదువునేర్పించబడుతుందన్నారు.తక్కువ మహిళాఅక్షరాస్యతగల మండలాల ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, సంచార జాతుల వర్గాల వారిగ ప్రాదాన్యతగా అక్షరాస్యత కార్యక్రమాలు జిల్లాలో చేపటాటం జరుగుతుందన్నారు. ఎన్ఐఎల్ పిలక్ష్యాలను వివరించారుప్రాధమికఅక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాధమికవిద్య, వృత్తినైపున్యాలు, నిరంతర విద్యల క్ష్యాలను సాధించేదిశగా సంబంధిత అధికారులు చర్యలుచేపటట్టంజరుగుతుందని సదస్సులో సూచించారు. ఈసదస్సులో డిఆర్‌డిఓ సాంబశివరావు, డిఇఓ విజయకుమారి, వయోజ ఏవిద్యడిడ నాగలక్ష్మి, ఆర్ఎస్ఇటిఐడైరెక్టర్స్ జివిఆర్ కృష్ణ, బి.సురేందర్‌బాబు ,మేడ్చల్‌జిల్లాపిఓకె ఇన్‌చార్జి అనిత,ఎపిఓ శ్రీనివాస్ బాబు, డిపిఆర్ ఓస్వర్ణలత, పలువురు పాల్గొన్నారు.

146మంది లైసన్స్ సర్వేయర్ల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి కావటంతో 52రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా సర్టిఫికేషన్ వెరిఫికేషన్ పూర్తి చేశారు. ఆ తరువాతనే శిక్షణా కార్యక్రమాన్ని ప్రారభించారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్వేయర్లకు సూచించారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాల్‌లో సర్వేయర్ల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి చేసి రెండవ రోజు మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేయర్లు మీ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న వారు ఈ శిక్షణకు సర్వేయర్లు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈశిక్షణ52రోజుల పాటు నిర్వహించటం జరుగుతుందని, ఈశిక్షణ పొందిన తరువాత బాధ్యతలు



కార్యాలయంలో 146మంది లైసన్స్ సర్వేయర్ల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణ సందర్భంగ మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న తహసీల్దార్ యాదగిరిరెడ్డి, పలువురు అధికారుల దృశ్యం

## లైసన్స్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**146మంది లైసన్స్ సర్వేయర్లకు 52రోజుల పాటు శిక్షణ ..పాల్గొన్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**శామీర్‌పేట,మే27, ప్రభాతవార్త:** కొత్తగా నియమితులైన బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు.

ఈకార్యక్రమంలోశామీర్‌పేటమండలతహసీల్దార్ యాదగిరిరెడ్డి, సర్వేల్యాండ్ రికార్డు ఎడి శ్రీనివాస్, బలరాం డిప్యూటీఐఒఎస్,సత్యమ్మ డియెస్, శ్రీనివాసచారి, పాల్గొన్నారు.

# తాండూరు జాబ్ మేళాను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 29న తాండూరులో నిర్వహించే జాబ్ మేళా ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈనెల 29న తాండూర్‌లో నిర్వహించే జాబ్ మేళా పై తాండూరు శాసన సభ్యులు బుయ్యాని మనోహర్‌రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ (ఇజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 29న తాండూర్‌లో నిర్వహించే జాబ్ మేళా ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళాకు విచ్చేసే నిరుద్యోగులకుమౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. తాండూరు శాసన సభ్యులు బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ నందు జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు సమాచారాన్ని చేర వేసేందుకు అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఇలాంటి జాబ్ మేళాలద్వారామంచి అవకాశాలు కల్పించే వారమవుతామని ఆయన అన్నారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్టాళ్లు ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమన్వయకమిటీ సమావేశంలోఅదనపు కలెక్టర్ సుధీర్, ఇజీఎంఎం ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌కృష్ణన్,జెడిఎంసతీష్ తాండూర్ సిడిపిఓ శ్రీలత,



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

మున్సిపల్‌కమిషనర్విక్రమ్‌సింహరెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

**సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలి-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్వికారాబాద్, మే 27, ప్రభాతవార్త:** సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్‌లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాలు ఉండే విధంగాసూచికబోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్‌ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లు ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీని విస్తీర్ణంచేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్‌ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి సున్నం వేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను, వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్‌తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.



# ‘కల్లుకోసం’ ఆరాటం ‘ఆరోగ్యంతో చెలగాటం’

## కార్పోరేట్ ’ స్థాయిలో కల్తీ కల్లు వ్యాపారం

## రాజకీయ అండదండలతో కాంట్రాక్టర్ల దాష్టికం





**నవాబుపేట మే 27,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు సాంప్రదాయ పానీయమైనా కల్లు సేవనం నేడు కొందరికి కల్పతరువుగా మారింది దీంతో విచ్చలవిడిగా కల్తికల్లును గుప్పిస్తూ సొమ్ము చేసుకుంటున్న తీరు మండలంలో జోరుగా కొనసాగుతోంది. కల్తి కల్లుకు అలవాటుపడిన సామాన్యులు నిత్యం కల్లు కడులోపడనిదే రోజుగడవని పరిస్థితిని కల్పించారు. ఈ నేపథ్యంలోనే దాదాపు 100కు పైగా టీఎఫ్‌టీ లైసెన్స్‌లు రెండు సొసైటీలు కలిగి ఉన్న మండలంపై కొన్ని సంవత్సరాలుగా కాంట్రక్టర్ల కన్ను పడింది. స్థానికులు కొందరితో జత కట్టి స్థానికేతరులు కాంట్రాక్టర్లుగా మారి ఈ దందాను నడిపిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. కల్తి కల్లును తాగి మండల గ్రామాల్లో 4 సంత్సరాల క్రితం పలువురు ఆసుపత్రుల పాలైన సంఘటను ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కల్తి కల్లు తయారు చేసి సరఫరా చేసిన వారిపై పోలీసు కేసులుకూడా నమోదైన సంఘటనలను ఉన్నాయి. ప్రజల భాగోగులు చూసెవారే ప్రజల బలహీతలను కాంట్రాక్టర్ల దగ్గర తాకట్టు పెట్టడం ఇక్కడ సర్వ సాధారణమైయిందని ఈ దుసాంప్రదాయాన్ని ఉన్నత అధికారులు రూపుమాపాల్సిన అవసరం ఉన్నదని వారు భావిస్తున్నారు.

కల్తి కల్లు మండలంలో ఏరులై పారుతున్నదని అది ప్రజా ప్రతినిధుల గ్రామాల్లో కూడా విక్రయిస్తున్నారని తెలిసినా చర్యలు తీసుకోవాలని నినదించిన పాపాన పోరని ప్రజలు ఏమైపోతే వారికేమని అందుకే నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తారని పలువు విచారం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాత్రిపూట లారీలకొలది కల్లు ఆయా గ్రామాలకు ఇతర ప్రాంతాల నుండి సరఫరా జరుగుతున్న విషయం అందరికి విదితమే ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపిటీసిలకు, తదితర నాయకులకు తెలియనిది కాబోలు ఏ ఒక్కరైనా కల్తి కల్లుపై నోరుమెదపరు ఎందుకంటే బాడా నాయకులు అండదండలు వారికి మెండుగా ఉన్నాయన్న విషయం వారికి తెలుసు. ఈ నేపథ్యం ఇదిలా ఉండగా టిఎఫ్‌టీ లైసెన్స్ దారులు కొందరు కాంట్రాక్టర్ల దారికి రాకపోతే వారిని వేధించడం దారికి తెచ్చుకోవడం దందాను పడపడం సర్వసాధారణ మైయిందని ఎన్నాళ్ళు ఈకల్తికల్లు తాగి ప్రజలు ఆరోగ్యాలను పాడు చేసుకోవాలో సంబంధిత అధికారులు, ప్రశ్నించే వారుసమాదానం చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ప్రజలకు స్వచ్ఛమైనకల్లుతాగే అదృష్టాన్ని కల్పించరా అంటూ నిట్టూరుస్తున్నారు.

ఇప్పటికే కొందరు వృద్దులు కల్తీ కల్లుకు బానిసలై ఆరోగ్యాన్ని పాడుచేసుకుని ఆసుపత్రు లకు వెళ్ళి పింఛన్ డబ్బులు దారపోసి ఇబ్బం ఏదైనా పుణ్యక్షేత్రాలకు సుదూర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు కల్లు తాగేవ్యసనపరులు అక్కడ కల్లు లభించకపోవడంతో మానషిక పరమైనా ఇబ్బందులకులోనైతప్పిపోయిన సంఘటనలు కోకోళ్ళలుగా ఉన్నాయి కొందరు నేటికి ఆచూకి లభించకుండా పోయినవారు ఉన్నారు. మానషికంగా బలహీనపడి ఇటీవలే కదులుతున్న రైలు నుండి దూకి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన కూడా ఉంది. ఆరోగ్యంపై ఇంతటి ప్రభావాన్ని చూపుతున్న కల్తి కల్లును నిషేధించే యత్నం జరగకపోవడం శోచనీయమని ఇది ఎక్కడకు దారితీస్తుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.యువకులు కూడా కొందరు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు కల్లు తాగే సంస్కృతి గ్రామాల్లో ఆందోళన కలిగిస్తున్నదని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. ఈ విషయమై వివరణ కోరడానికి సంబంధిత అధికరారులు స్థానికంగా అందుభాటులో లేకపోవడం విదితమే.


మాట్లాడుతున్న ఎఎస్ఐ మణమ్మ

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎఎస్ఐ

**హుస్నాబాద్ రూరల్, మే 27, ప్రభాతవార్త :** నూతన చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ మణమ్మ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మహిళా రక్షణ చట్టాలతోపాటు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలు, రుగ్మతల, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటికి చట్టపరంగా విధించే శిక్షల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఎలాంటి సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం అందించి సహాయం పొందవచ్చన్నారు. సహాయం కోసం 100, 8712667434, సైబర్ నేరానికి పాల్పడితే 1930లకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుల్స్ ప్రశాంతి, స్వప్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసిన బిల్లులు అడిగితే అరెస్టు చేస్తారా ?

### టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్


అరెస్ట్ అయిన సర్పంచ్‌లు

**హుస్నాబాద్ రూరల్, మే 27, ప్రభాతవార్త :** తాము సర్పంచ్‌లుగా ఉన్నప్పుడు గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి తమకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలని ప్రభు త్వాన్ని అడగడమే సర్పంచ్‌లు చేసినా తప్పా అని టిడిపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ బత్తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు గంగం మదన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్లకుండా వారిని పోలీసులు మంగళవారం ఉదయమే ముందస్తు అరెస్టుచేశారు. అరెస్టయిన సర్పంచ్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయి 18 నెలలు దాటుతున్నా ఇప్పటివరకు వారికి రావాల్సిన బిల్లులు చెల్లించకపోగా ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేశామని ప్రకటించడంతో అప్పులు ఇచ్చినవారు అప్పులు చెల్లించాలని ఇళ్లమీదికి వస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. అరెస్టయినవారిలో మాజీసర్పంచ్‌లు తోడేటి రమేష్, బత్తిని సాయిలు, బత్తుల మల్లయ్య, లతసంపత్, దుండ్ర భారతియాదగిరి, హేమలత మధు సూదన్, రాజేశ్వరీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## శరీర దానానికి ముందుకొచ్చిన యువకుడు


అంగీకార పత్రాన్ని అందిస్తున్న సాయికృష్ణ

**హుస్నాబాద్ టౌన్, మే 27, ప్రభాతవార్త :** పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన గట్టు సాయి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తన మరణానంతరం కాకతీయ మెడికల్ కళాశాలకు తన శరీరాన్ని దానం చేస్తూ అంగీకారపత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బూట్ల రాజమల్లయ్యతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యార్థుల పరిశోదన కోసం తన మరణాంతరం శరీరాన్ని దానంగాఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వైద్య విద్యార్థులు పార్థీవ దేహాల కొరతతో పరిశోధనకు చేయలేకపోతున్నారన్నారు. ప్రతీ ఒక్కరు శరీర అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరణాంతరం శరీరాన్ని దానం చేసిన శివకృష్ణను ఆయన అభినందించారు.

## పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు


పోలీసుల అదుపులో మాజీ ప్రజాప్రతినిధులు

**కొమురవెల్లి, మే 27, ప్రభాతవార్త :** పెండింగ్ బిల్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు ఛలో హైదరాబాద్ ప్రజా భవన్‌కు పిలుపునివ్వడంతో మంగళవారం ముందస్తుగా కొమురవెల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించుమంటే పోలీసుల చేత అరెస్టులు చేయించడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టుచేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు స్వామిగౌడ్, కరుణాకర్, రవీందర్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## బిజెపి మండల కార్యవర్గం నియామకం

**చిన్నకోడూరు,మే 27, ప్రభాతవార్త :** బిజెపి మండల కార్యవర్గన్ని జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మంగళవారం మండల అధ్యక్షులు సూరగోని శేఖర్‌గౌడ్ నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి రాజిరెడ్డి, మడిపల్లి బాపయ్య, నాగరాజు, రెడ్డి మహేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులుగా బస్వారాజు మహేష్, అక్కి సంతోష్‌లను నియమించారు. అలాగే కార్యదర్శులుగా సలేంద్రి సంపత్, కంపి పరుశరాములు, మన్నె నాగరాజు, నరేందర్, కార్యవర్గ సభ్యు లుగా రవి, సంజీవ్, రాకేష్, పండుగ రామచంద్రం, పోచయ్య, అకుల శ్రీనివాస్, కంపి శంకర్‌బాబులను నియమించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రామచంద్రం,నాయకులు నిమ్మల శ్రీనివాస్, భూమేష్‌గౌడ్, బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం

# జవహర్‌లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

### గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

**గజ్వేల్, మే 27 (ప్రభాతవార్త):** దేశాభివృద్ధిలో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు.ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్ర చెరిపివేయాలని చూస్తున్న ప్రధాని నరేంద్రమోడి పాకిస్తాన్‌పై యుద్ధం విరమింపజేసి భారత సైన్యం బలమైన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీల కుటుంబ చరిత్రను కించపరిచేలా ప్రచారం చేస్తున్న బిజెపి నేతలు పూజ్య బాపూజీ మహాత్మగాంధీని చంపిన గాడ్సే వారసులని ఎద్దేవ చేశారు. దేశాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుండగా, దేశాన్ని దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టుతున్న బిజెపి అంబానీ, ఆదానీల కొమ్ముకాస్తూ లక్షల కోట్లు కట్టబెడుతున్నట్లు తెలిపారు. పదహారేళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన నెహ్రూ నూతన సాంకేతికతను అందుబాటులోకి తేగా, ఆధునిక భారత్‌గా తీర్చిదిద్ది అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ఖ్యాతిని తెచ్చిపెట్టినట్లు గుర్తుచేశారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రణాళికలు రచించి ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు దక్కుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, డప్పు గణేష్, కన్నా యాదవ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, శివులు, జహీర్, లక్ష్మణ్, మహేష్, రమేష్, అరుణ్, బాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


పూజల హరికృష్ణకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

## కోటిలింగాల దేవాలయం వార్షికోత్సవాలకు ఆహ్వానం

**సిద్దిపేట అర్బన్, మే 27, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ ఉమా పార్థివ కోటిలింగేశ్వర దేవాలయ నూతన ఆలయ కమిటీ డైరెక్టర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహించే స్వామి వారి 46వ వార్షికోత్సవ ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలీం, యాదగిరి, ఎల్లం యాదవ్, లక్ష్మీ, పూజల గోపికృష్ణ, వాహబ్, మంద పాండు, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, అజ్మత్, మనోహర్,డైరెక్టర్లు శ్రీనివాస్, ఎల్లగౌడ్, మాధవి, భూమేష్, అనూష, యాదగిరి, ఈవో రవీందర్ పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి : రాజేశం


కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మే 27, ప్రభాతవార్త :** పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని సిద్దిపేట పట్టణ పద్మశాలీ సమాజం నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా కాముని రాజేశం అన్నారు. మంగళవారం నూతన కార్యవర్గం సిరిసిల్ల రోడ్డులోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు రావాలన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సహకారంతో సిద్దిపేటలోని చేనత కార్మికులకు, పద్మశాలీలకు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలను అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. పద్మశాలి సమాజం శ్రీ మార్కండేయ దేవాలయం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిగాది బాల్‌రాజు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి, కమిటీ సభ్యులు సూరం ప్రసాద్, పెద్ది అశోక్, ఇప్పకాయల శ్రీహరి, గుండు రవితేజ, చిలుక అంజనేయులు, పెద్ది శ్రీనివాస్, బైరి ప్రకాష్, దీకొండ మహేష్, అడేపు శ్రీనివాస్,కొండబత్తిని రాజ్కోటి, పేర్ల రాజేంద్రప్రసాద్, దండే సంతోష్‌కుమార్, శ్రీమాన్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు మర్కుక్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం

**మర్కుక్, మే 27 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 28వ తేదీ బుధవారం ఉదయం 8.30 గంటలకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 5వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకు కొనసాగుతున్న ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మర్కుక్ రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి మండల పరిధిలోని రైతులు హాజరై వ్యవసాయంలో నూతన పద్ధతులను, శాస్త్రవేత్తలు సూచించే విధానాలను తెలుసుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

**దుబ్బాక, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను మాను కోవాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం ప్రకటనలో హెచ్చరించారు.అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదరిపల్లిలో 294 సర్వే నంబరులో భూముల తాలూకా ఎస్సీ, ఎస్టీలు ఎవరైతే ఉన్నారో వారు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంకు వచ్చి వినతి పత్రం అందస్తే తదుపరి కేసు వివరాలు జిల్లాకలెక్టర్‌కు, ప్రభుత్వ అధికారులకు అందజేసి చట్టపరంగా వారికి తప్పక న్యాయం చేయిస్తామన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ తప్పుడు జీవోలతో భూములు రిజిస్ట్రేషన్ చేయించినట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు. నిరూపించకుంటే ఎటువంటి శిక్షకైనా సిద్దంగా ఉన్నావ అని ప్రశ్నించారు. తాము తప్పుడు జీవోలతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్దంగా ఉన్నామని తెలిపారు. తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడాలన్నారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ రాష్ట్ర ప్రజలందరికీ అండగా ఉండి అన్యాయం జరిగినచోట అడ్డుకొని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందన్నారు.

## టిజెఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**గజ్వేల్ టౌన్, మే 27 (ప్రభాతవార్త):** తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టిజెఎఫ్) రజతోత్సవ సంబరాల పోస్టర్లను టిజెఎఫ్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన టిజెఎఫ్ 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలిదశ ఉద్యమంలో ప్రజలను చైతన్యపర్చడంలో తెలంగాణ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని వారు గుర్తుచేశారు. ఈనెల 31న హైద్రాబాద్‌లోని జలవిహార్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గం నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే సభ్యులు ఎం.కరుణాకర్, సిహెచ్.కృష్ణ, మల్లేశం, శంకర్, యాదగిరి, కరుణాకర్, ప్రభాకర్, నరేష్, ఎం.స్వామి, భాను తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గజ్వేల్ టౌన్, మే 27 (ప్రభాతవార్త):** వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్‌లోని ఇందిరాపార్కు చౌరస్తాలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని కాసం సుశీలమ్మ, భూమయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం దేవాలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందన్నారు. ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి అమావాస్య రోజు ప్రముఖులను సన్మానించే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మల్లయ్యను ముఖ్య అతిథిగా ఆహ్వానించి సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, దూబకుంట మైత్రాములు, భద్రయ్య, అయిత సత్యనారాయణ, సిద్దిరాములు, రుక్మయ్య, ఉప్పల భార్గవ్, సాంబయ్య, శ్రీహరి, కైలాస ప్రశాంత్, సంతోష్, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, మే 27(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని బగలాముఖి శక్తి పీఠంలో అమావాస్య పర్వదిన సందర్భంగా అమ్మవారికిమహామంత్ర హవనం, హరిద్రార్చన, హోమము, పూజా కార్యక్రమాలు అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమావాస్య పర్వదిన సందర్భంగా అమ్మవారి దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు భాగ్యలక్ష్మి వెంకటరామిరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థల దాత పబ్బ రమేష్ గుప్త, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్, మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, పోచ గౌడ్, వంజరి కొండల్, భక్తులు పాల్గొన్నారు.

## మహమూద్‌అలీని పరామర్శించిన జుబేర్‌పాషా

**గజ్వేల్, మే 27 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ అనారోగ్యంతో మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు, ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్‌పాషా ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.


మహమూద్‌అలీని పరామర్శిస్తున్న జుబేర్‌పాషా


నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మాజీ ప్రధాని నెహ్రూకు ఘన నివాళి

**సిద్దిపేట రూరల్,మే 27, ప్రభాతవార్త :** భారతదేశ తొలి ప్రధానమంత్రి భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ దార్శనిక నాయకుడని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నెహ్రూ పార్కు వద్ద ఆయన విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రావు, లక్ష్మీ, కలీం, పూజల గోపికృష్ణ, యాదగిరి, శంకర్,రాములు, మీసం మహేందర్ యాదవ్, గయాజుద్దీన్, వాహబ్, అజ్మత్, మంద పాండు,రజిని,వనజ, బొగ్గు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జున్‌రెడ్డి

**హుస్నాబాద్ రూరల్, మే 27, ప్రభాతవార్త :** పట్టణంలో ఎమ్మెల్యే, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నెలల గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభించడం లేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ అయిలేని మల్లిఖార్జునరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ పట్టణంలో గతంలో వేసిన సిసి రోడ్లు చెడిపోయి వాహణ దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## పేద ఆర్యవైశ్యుడికి ఆర్థిక సహాయం

**సిద్దిపేట అర్బన్, మే 27, ప్రభాతవార్త :** పేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకోవడానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు అంజనేయులు అన్నారు. కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు పడమటింటి లక్ష్మీనారాయణకు ఇల్లు నిర్మించుకోవడానికి స్థలానికి జిల్లా ఆర్యవైశమహాసభ ఆధ్వర్యంలో మంగళవారం కోహెడ వేంకటేశ్వర గార్డెన్‌లో రూ.61 వేలు ఆర్థిక సహాయం లక్ష్మీనారాయణకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి, పేద కుటుంబాలు స్వయం ఉపాధి పొందడానికి సహకారం అందించడానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం ముందుంటుందన్నారు. పేదఆర్యవైశ్యులను ఆదుకోవడానికి భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు మాంకాల నవీన్‌కుమార్, గంప కృష్ణమూర్తి, మాధవి, మరియాల వాణి, కోహెడ మండల అధ్యక్షులు కాపర్తి శ్రీనివాస్, రవీందర్, సత్యనారాయణ, రవీందర్, అశోక్, లక్ష్మీనారాయణ, కరుణాకర్ తదతరులు పాల్గొన్నారు.


పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

## మహిళ అదృశ్యం

**శివ్వంపేట, మే 27 (ప్రభాతవార్త) :** అత్తగారి ఇంటికి వెళుతున్నానని వెళ్లిన మహిళ అదృష్టమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మధుకర్‌రెడ్డి కథనం ప్రకారం... శభాష్‌పల్లి గ్రామానికి చెందిన కోట్ల రాజు చిన్న కూతురు మమత(24) అత్తగారి ఇంటి నుండి 15 రోజుల క్రితం పుట్టిల్లు అయిన శభాష్‌పల్లి గ్రామానికి వచ్చింది. ఈనెల 21న 3 గంటల సమయంలో తిరిగి అత్తగారి ఊరు వడ్డేపల్లి గ్రామానికి వెళ్తున్నామని తండ్రికి చెప్పి కూతురు తనుశ్రీని తీసుకొని వెళ్లిపోయింది. మమత అత్తగారింటికి వెళ్లలేదని తెలిసి చుట్టుపక్కల వెతికిన బంధువులకు ఫోన్ చేసి అడిగిన ఆచూకీ లభించలేదు. మమత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

**మరో మహిళ...**

**నర్సాపూర్ రూరల్, మే 27, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుండని నాగమణి(20) మూడు సంవత్సరాలుగా బ్రాహ్మణపల్లి నుండి నర్సాపూర్‌లోని ఒక స్టీల్‌షాప్‌లో పనిచేస్తుంది. నెల రోజుల నుండి పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటుంది. కాగా 26 సోమవారం మధ్యాహ్నం సమయంలో నర్సాపూర్ వెళ్లి పని చేసిన డబ్బులు తీసుకొస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లింది. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు. మొబైల్‌కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుంది. యాదయ్య ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై లింగం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తప్పిపోయిన అమ్మాయి ఆచూకీ గురించి తెలిసిన వారు నర్సాపూర్ ఎస్సై లింగం నెంబర్ 8712657941, లేదా, జాన్ రెడ్డి, సిఐ నంబర్ 8712657940 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## వడ్ల కుప్పకు ఢీకొని వ్యక్తి మృతి

**శివ్వంపేట, మే 27 (ప్రభాతవార్త) :** వడ్ల కుప్పకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి కథనం ప్రకారం... పెద్దగోటిముక్ల గ్రామానికి చెందిన బాణాపురం కార్తీక్, స్నేహితుడు కొత్తల యశ్వంత్ ఇద్దరూ కలిసి ఈనెల 26న రాత్రి 7 గంటలకు కూరగాయలు కొనడానికి గోమారం గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో గోమారం హైస్కూల్ వద్ద రోడ్డుపై ఉన్న దాన్యం కుప్పకు ఢీకొని కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కార్తీక్‌కు తీవ్ర గాయాలైన గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని తండ్రి బాణాపురం నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**దుబ్బాక, మే 27, ప్రభాతవార్త :** ఇంటికి తాళం వేసి వేరే ఇంటికి వెళ్లి తిరిగి వచ్చే సరికి చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని గోసాన్‌పల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. దుబ్బాక ప్రొబేషనరీ ఎస్ఐ అరుణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన కొమ్ము స్వామి అనే వ్యక్తి ఒక దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి గ్రామంలోనే వారం రోజుల నుంచి గదిని నిర్మింకుకుంటున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో గ్రామంలో ఉన్న ఇంటికి తాళం వేసి నూతనంగా నిర్మించుకుంటున్న గదికి కుటుంబ సభ్యులు వెళ్లినట్లు తెలిపారు. ఉదయం ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంట తాళం పగిలి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టిబడి ఉందన్నారు. సంఘటనలో ముప్పావుతులం బంగారం, 15 తులాల వెండి వస్తువులను అపహరణకు గురైనట్లు వివరించారు. బాధితుడు కొమ్ము స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.


సంఘటనపై విచారణ చేస్తున్న దృశ్యం

# వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి శిక్షణ శిబిరం దోహదం

### కల్నల్ రమేష్ సరియాల్

**పటాన్‌చెరు, మే 27, ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని 33(తెలంగాణ) బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాద్(రుద్రారం) ప్రాంగణంలో నిర్వహిస్తున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరాన్ని(సీఏటీసీ-III) కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీని నిర్వహణ కోసం మంచి వసతులను కల్పించడమే గాక, అద్భుతమైన ఏర్పాట్లు చేసిన గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాడెట్లు కఠినమైన శిక్షణ పొందేందుకు, విలువైన జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక వేదికగా ఇటువంటి శిబిరాలు ఉపకరిస్తాయని కల్నల్ సరియాల్ చెప్పారు. అంకిత భావం, క్రమశిక్షణ, స్నేహ స్ఫూర్తితో మెలగాలని క్యాడెట్లకు సూచించారు. వ్యక్తులుగా మాత్రమే కాకుండా, దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇదో మంచి అవకాశంగా అభివర్ణించారు. పది రోజుల శిబిరంలో తెలంగాణ వ్యాప్తంగా 600 మంది క్యాడెట్లు పాల్గొంటుండగా, వారిలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడానికి, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి, నిర్మాణాత్మక శిక్షణ, కార్యకలాపాల ద్వారా జీవితకాల విలువలను నిర్మించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ శిబిరం కల్పిస్తోంది. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్, అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్లు, తెలంగాణలోని ఎన్ సీసీ 9, 12, 32, 33వ బెటాలియన్ల క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ అపూర్వ సన్నివేశాన్ని కలకాలం గుర్తుంచుకునేలా గ్రూపు ఫోటోతో ఈ కార్యక్రమం ముగిసింది.


శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న కల్నల్ రమేష్ సరియాల్

